నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, ఆదివారం 18 మే 2025 | MAHABUBNAGAR NARAYANPET

వడ్లను కుప్పగా పోస్తున్న రైతు

అకాల వర్షాలతో.. అన్నదాతల ఆందోళన

కొల్లాపూర్ రూరల్, మే 17 : మండల కేంద్రంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యం అకాల వర్షాలకు తడవ కుండా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తు న్నారు. మార్కెట్ యార్డుకు రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి పదిరో జులు అవుతున్నా.. అధికారులు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ నత్తన డకన తూకాలు కొనసా గిస్తు న్నారని రైతులు వాపో తున్నారు. ఇప్పుడు ఉరు ములు మెరు పులతో అకాల వర్షాలు కురుస్తు న్నాయి.. యార్డులో వడ్లు తడుస్తు న్నాయి. వాటిని ఎండలకు ఆర బెట్టడా నికి రోజులు గడుస్తు న్నాయి. ధాన్యం వర్షాలకు తడిసి ముద్దయ్యి మళ్లీ తేమ శాతం పెరిగి ధాన్యం నాణ్యత తగ్గి తూకం తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. యార్డులో కొన్ని వందల టన్నుల ధాన్యం ఉన్నా కొనుగోలు చేయడంలో అధికా రుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తర లించ కుండా ఉండడంతో యార్డుల స్థలం లేక బయట నుంచి మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని తీసుక రావా డానికి రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి పోతుంటే రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్ని వేగవం తంగా తూకాలు చేసి వెంటనే మిల్లులకు త్వరగా తరలించడా నికి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నారు.

మార్కెట్ యార్డులో ధాన్యం

కిరాయి వాహ నాలతో వడ్ల లోడ్లను తీసుకెళ్లి రైస్‌మి ల్లులో వేసే వరకు ఒక్కో రైతుకు రూ.5వేల ఖర్చులు అవు తుం డ్రి రైస్‌మిల్ యజమానులు, పీఏసీసీఎస్ కార్యాల యం సిబ్బంది లారీ కాంట్రాక్టర్ కుమ్మక్కై ట్రక్ సీట్లను తీసు కొని రైతులకు పడాల్సి న డబ్బులు లారీ కాంట్రాక్టర్ అ కౌంట్‌లో జమ చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. రైతులకు వాహనాల ఖర్చులు అధికారులు ఇప్పించా లని అడగడంతో సంబంధిత అధికారులు అక్కడి మెల్లగా జారుకున్నారు.

‘పాలమూరు’ను పూర్తి చేయరా ..?

- ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి పేరుకే పరిమితమా.. నిధులు కేటాయించరా..?
- రాజకీయ జన్మనిచ్చిన కల్వకుర్తికి మొండి చెయ్యేనా..?
- మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు కేటాయించి రుణం తీర్చుకోవాలి
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, మే 17: కేసీఆర్ ప్రభుత్వం హయాంలో 90శాతం పనులు పూర్తయిన పాల ములు– రంగారెడ్డి ఎత్తి పోతల పథకం పనులను పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపా ల్‌యాదవ్ ప్రశ్నించారు. 10శాతం పనులు పూర్తి చేస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి జిల్లా సస్య శ్యామలంగా మారే క్రమంలో ఎందుకు నిధులు కేటా యించడం లేదని జై పా ల్‌యాదవ్ అసహనం వ్యక్తం చేశారు. శనివారం కల్వకు ర్తి లో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత సూదిని జైపా ల్‌రెడ్డి పేరునే పాల ములు– రంగారెడ్డి పథకానికి పెట్టడాన్ని అన్ని వర్గాల వారు సమర్థించారని, జైపాల్‌రెడ్డి పేరు పెట్టి కూడా పాలమూరు–రంగారెడ్డి పథకాన్ని పక్కన బె ట్టడం చూస్తుంటే పలు అనుమా నాలు తలెత్తు తున్నా యని జై పా ల్‌యాదవ్ ఆందో ళన వ్యక్తం చేశారు. రూపాయి కేటా యిం చకుండా తట్టెడు మట్టి ఎత్తకుండా 16నెలలు రేవంత్ ప్ర భుత్వం చేస్తున్న పనేమిటని మండిపడ్డారు. కల్వకు ర్తిలో జైపా ల్‌రెడ్డి విగ్రహా వి ష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ తనకు జన్మనిచ్చిన, రాజకీయ జన్మనిచ్చిన కల్వకుర్తిని అభివృద్ధి పథంలో ముందం జలో ఉంచుతానని ప్రకటించి ఇప్పటి వ రకు కొత్త పనులకు నయా పైసా కూడా కేటా యిం చక పోవడం వి డ్డూరమ న్నారు. కేసీఆర్ ప్రభు త్వంలోనే కల్వకుర్తికి 100 పడ కల దవా ఖాన, ట్రామాకేర్ సెంటర్ మంజూ రైతు డి, వాటికి డబ్బులు కేటాయిం చకుండా పుట్టిన గడ్డపై రాజకీయా లుదికని ఆయన ప్రశ్నిం చారు. కొడం గల్‌కు మెడికల్ కళా శాల, నారా యణ పేట– కొడం గల్‌కు పీఆర్ఎల్ ఐ ద్వారా సాగు నీరు అందిం చేదు కు రూ.4వేల కోట్లు కేటా యిం చారని, మరి పుట్టినగడ్డ, రాజకీయ జన్మనిచ్చిన కల్వకుర్తి ఏం పాపం చేసిందని దుయ్య బ్బుతూ. పాలమూరు– రంగారెడ్డి పూర్తి చేస్తే కల్వకుర్తి ప్రాంతానికి 1.50ల క్ష ఎక రాలకు సాగు నీరు అందుతుందని, కేఎల్ఐ పెండింగ్ పనులను పూర్తి చేస్తే డీ–82 ద్వారా రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం నాగిళ్ల వరకు సాగునీరు అందుతుందని జైపా ల్‌యాదవ్ వివ రిం చారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కేఎల్ఐ, పీఆర్ఎల్ఐ పూర్తికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కల్వకుర్తికి మెడికల్, ఇంజినీరింగ్ కళా శాలలు మంజూరు చేయాలని, పారిశ్రా మికంగా అభివృద్ధి చేసేం దుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని సీఎంకు జైపా ల్ యా డ్‌కు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో కల్వకుర్తి నియో జకవర్గంలో ఎస్టీ గ్రామ పంచాయతీల్లో బీటీ రోడ్డు వే యిస్తే వాటి బిల్లులను పెండిం గ్‌లో ఉంచడం అత్యంత దు ర్మార్గమని ఆయన వాపోయారు. హైదరాబాద్– శ్రీ శైలం రెండులేన్ల జాతీయ రహదా రి నా లుగు లేన్ల రహదారిగా మార్చే పని ఎందుకు పెండిం గ్‌లో పడిందో ప్రజలకు చెప్పా లని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం కక్షలతో వ్యవహరిస్తూ.. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయ కుండా వీధి నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్ర జలు తిరు గుబాటు చేసే సమయం ఆసన్న మైందని ఆయన అన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

గన్నీ బ్యాగుల్లేవ్..

గన్నీ బ్యాగులు ఎప్పుడిస్తారంటూ అదనపు కలెక్టర్‌ను ప్రశ్నిస్తున్న రైతులు

- కలెక్టర్ ఫిర్యాదు చేసిన రైతన్నలు
- నేరడగంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్
- సమస్యలు వినకుండానే వెళ్లిపోయారని రైతుల ఆరోపణ

మాగనూరు, మే 17 : వడ్ల దిగుబడి ఎక్కువగా ఉన్న ఊర్లకు గన్నీ బ్యాగులు రావడంలే దని నేరడగం గ్రామస్తులు నా రా యణపేట కలెక్టర్ సిక్తా పట్నా యక్‌కు ఫిర్యాదు చేయగా ఆమె ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శనివా రం గ్రామంలో పర్యటిం చారు. జిల్లా వ్యవ సాయశాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లయ్ అధి కారి, ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్, తాసీల్దార్ సురేశ్‌తో కలిసి అదనపు కలెక్టర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిం చారు. ఈ సంద ర్భంగా రైతులు గ్రామానికి గన్నీ బ్యాగులు, లారీలు రావ డం లేదని డబ్బులు ఇచ్చిన వారికే వెళ్తు న్నా యని అదనపు కలెక్టర్‌కు వివ రిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో నేర డగం గ్రామపం చాయతీ కార్యాల యంలో చర్చలు జరిపా రు. అనం తరం బయటి అన్నారు. సోమవారం సీ ఎం కొండారెడ్డిపల్లికి వస్తు న్న నేప థ్యంలో కల్వకుర్తికి మెడిక ల్, ఇంజినీరింగ్ కళా శాలల మంజూరు ప్ర క టనతో పాటు సాగునీటి ప్రాజెక్టుల కోసం పారి శ్రా మిక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచిం చారు. కార్య క్రమంలో మున్సిపల్ మాజీ అధ్యక్షుడు ఎడ్మ సత్యం, బీఆర్ ఎస్ నాయకులు రాంరెడ్డి, సూర్యప్రకాశ్‌రావు, షాహెద్, గోవ ర్ధన్, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు విజయ్‌గౌడ్, వెంక ట్రెడ్డి, మనో హర్‌రెడ్డి, అడ్వకేట్ జంగయ్య పాల్గొన్నారు. వచ్చిన ఆయన మాట్లాడుతూ ప్రస్తు తానికి 20,000 గన్నీ బ్యాగులు అం దుబాటులో ఉన్నాయని రేపటిలోగా 70,000 బ్యాగులు పంపిస్తామని చె బుతూ వెళ్లిపోయారు. దీంతో రైతులు స మ స్యలు పూర్తిగా వినకుండా వెళ్లిపోవడం ఏంటని గన్నీ బ్యాగుల సమ స్యనే కాదని ఇక్కడ కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నా యని వాటిని ఎవరికి చెప్పుకోవాలో మాకు సమాధానం ఇవ్వాలంటూ అదనపు కలెక్టర్‌ను రైతులు ప్రశ్నించారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచిం చడంతో సమ స్యను వింటున్నారు కానీ పరిష్కరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కొన్ని సమస్యలు రైతులు చెప్తుం డగానే అదనపు కలెక్టర్ కారు ఎక్కి వెళ్లిపోయారు. అనం తరం రైతులు అక్కడే ఉన్న అధికారులను గ న్నీ బ్యాగులు ఎప్పుడు వస్తా యని వచ్చిన బ్యాగులు ఎప్పుడు ఇస్తారని ప్ర శ్నిం చారు. రైతులు

SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్
కార్డియాలజీ విభాగము - 24/7 వైద్యసేవలు
SVS హాస్పిటల్‌లో కార్డియాలజీ వైద్య సేవలు 24/7 అందుబాటులో కలదు. ఆరోగ్యశ్రీ (Aarogyasri), ఉద్యోగశ్రీ (EHS), జర్నలిస్ట్ హెల్త్ స్కీం (JHS), ఆరోగ్య భద్రత (Aarogya Bhadratha), ఆరోగ్య సహాయత (AHS), దక్షిణ మధ్య రైల్వే (SCR), ఇతర ఇన్సూరెన్స్ గల అర్హులకు క్యాష్‌లెస్ పద్ధతిలో గుండె చికిత్సలు (స్టెంట్స్ etc) చేయబడును.
అనుభవజ్ఞులైన కార్డియాలజిస్ట్ అందుబాటులో కలరు.
Dr. K Bharath Nandan Reddy
MD, DM - Cardiology
వివరాలకు: 6303444232 మొబైల్ పై సంప్రదించగలరు.

పర్యవేక్షణ చేయకుంటే ఉద్యోగం ఎందుకు?

- డీఆర్‌డీవో నర్సింహులు
- రూ. 54లక్షలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీలో వెల్లడి
- షోకాజ్ నోటీసులు, రూ.3,113 రికవరీతో సరిపెట్టిన అధికారులు

సామాజిక తనిఖీ చేపడుతున్న అధికారులు

మూసాపేట, మే 17 : గ్రామ స్థాయిలో జరుగుతున్న పనులపై పర్యవేక్షణ చేయకుంటే ఉద్యోగం ఎందుకని ఎంపీడీవో కృష్ణయ్యపై డీఆర్‌డీవో నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1, ఏప్రిల్ 2024 నుంచి మా ర్చి 31 , 2025 వరకు మూసాపేట మండలంలోని ఆ యా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కంలో జరిగిన పనులపై శనివారం మూసాపేట రైతు వే దికలో సామా జిక తనిఖీ ప్రజా వేదికలో బహిరంగ స మీక్షా సమావేశం నిర్వహించారు. కార్య క్రమానికి ము ఖ్యఅ తిథిగా డీఆర్‌డీవో నర్సిం హులుతో పాటు, ఏపీడీ ముసాయిదా బేగం, ఫైనాన్స్ మేనేజర్ ప్రేమలత హాజ ర య్యారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం ఎస్ఆర్‌పీ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది జరిగిన అవినీతిపై గ్రా మాలు, పనుల వారీగా బహిరం గంగా తెలియజేశారు. మండల వ్యాప్తంగా 15గ్రామ పంచా యతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3.33 కోట్లు పనులు జరిగినట్లు, పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో రూ.1.41 కోట్లు పనులు జరిగినట్లు గుర్తించారు. ఈ పనుల్లో మొత్తం రూ. 54ల క్షు అవినీతి జరిగినట్లు బృందం సభ్యులు అధికారులు దృష్టికి తీసుకొ చ్చారు. అందుకు అధికారులు మాత్రం రూ. 3113 మాత్రమే రికవరీ చేయాలని, అదేవిధంగా నందిపేట, చక్రా పుల్, కొమిరెడ్డిపల్లి, దాసరిపల్లి, స్ఫూర్తి తుడా పంచాయతీ కార్యదర్శులు, టీఏలకు షోకాజ్ నోటీసులతో సరిపెట్టా రు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీడీవో అనురాధ, ఏపీవో పులేందర్, పంచాయతీ కార్య దర్శు లు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వడదెబ్బతో యువకుడి మృతి

రామకృష్ణ (ఫైల్)

అచ్చంపేట రూరల్, మే 17 : మండలం లోని బ్రాహ్మణపల్లిలో శనివారం తుమ్మల రామకృష్ణ(30) శనివారం వడదెబ్బతో మృతిచెందినట్లు గ్రామ స్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు పొలంలో పనిచేస్తూ సాయంత్రం అస్వస్థతకు గురి కాగా, కుటుంబ సభ్యులు గమనించి దవా ఖానకు తర లించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతు డికి భార్య సుమలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మొసలి దాడిలో రైతు మృతి

మొసలి లాక్కెళ్లిన వ్యక్తి కోసం గాలిస్తున్న జాలర్లు

తిప్పన్న (ఫైల్)

- నదిలోకి లాక్కెళ్లిన మొసలి

మాగనూరు/ కృష్ణ, మే 17 : రైతుపై మొసలి దాడి చేసి నదిలోకి లాక్కెళ్లిన ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం లోని కుసుమూర్తి గ్రామ శివారులోని భీమా నదిలో శనివారం చోటు చేసుకున్నది. గ్రామ స్తులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం తిప్పన్న(50), శివప్పతో కలిసి శనివారం తన వ్యవ సాయ పొలానికి నీరు పెట్టేం దుకు మోటర్ ఆన్ చేయగా బోరులో నీరు రాలేదు. దీంతో తిమ్మప్ప నదిలో దిగి ఫుట్‌బాల్ వద్ద చెత్త తీస్తుండగా మొసలి అతడిపై దాడి చేసి నీటిలోకి లాక్కెళ్లినట్లు శివప్ప తెలి పారు. గ్రామ స్తులు, కుటుంబ సభ్యులు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరు కున్న క్రమంలో గ్రామ స్తులు ఒడ్డున చూస్తుం డగానే మొసలి తిప్పన్నను నీటిలోకి లాక్కెళ్లినట్లు వారు తెలి పారు. ఏడుగురు జాలర్లు నీటిలో గాలిస్తున్నట్లు గ్రామ స్తులు తెలిపారు.

మొక్కజొన్న పంట దగ్ధం

ఉప్పునుంతల, మే 17 : ప్రమా దవశాత్తు జరిగిన అగ్ని ప్రమా దంలో మండలంలోని జప్తి సదగోడు గ్రా మానికి చెందిన శ్రీనివా సగౌ డ్‌కు చెందిన 4 ఎక రాల మొక్కజొన్న పంట శనివారం అగ్నికి ఆహుత య్యిం ది. గ్రామస్తుల కథనం ప్రకారం.. శ్రీనివా సగౌడ్ ఉప్పు నుంతల శివారులోని 4ఎక రాల పొలాన్ని కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగుచేశాడు. పంట కోత ద శలో ఉండగా, శనివారం పక్క రైతు తన పొలంలో ఉన్న పంట వ్యర్థాలను అంటిపెడుతున్న క్రమంలో ప్ర మా దవశాత్తూ నిప్పురవ్వలు ఎగిసిపడి మొక్కజొన్న పంటకు అంటుకోవడంతో దగ్గర పొలంలో ఉన్న రైతు ల సహా యంతో మంటలను అర్పే ప్రయత్నం చేశారు. అదుపులోకి రాకపోవడంతో అచ్చంపేట ఫైర్‌స్టేషన్‌కు సమా చారమిచ్చారు. ఫైరింజిన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చాయి. రైతుకు ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

సదగోడులో దగ్ధమవుతున్న మొక్కజొన్న పంటలో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వామ్మో చిరుత

- దోమలపెంటలో కొంతకాలంగా చిరుత పులి సంచారం
- భయాందోళనలో గ్రామస్తులు
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు

దోమల పెంట, మే 17: అమ్రా బాద్ మండలం అభ యారణ్యం సమీపంలోని దోమల పెంట, ఈగల పెంట గ్రామాల్లో కొంతకాలంగా చిరుత పులి సంచారం కల కలం రేపుతున్నది. దోమల పెంట, ఈగల పెంట, పా తా శంగా గ్రామాల్లో ప్రతి రోజూ చిరుత సంచరిం చ డంతో స్థానికులు భయాం దోళనకు గుర వ్తు న్నారు. ఇటీవల గ్రామంలో పెంపుడు జంతువులు, మూగ జీ వాలపై చిరుత దాడి చేసి గాయపరు స్తుది. శుక్రవా రం అర్ధరాత్రి దోమల పెంట గ్రామం పలు విధుల్లో చిరుత సంచరిం చడం సీసీ కెమెరాలో రికార్డు అ య్యింది. రాత్రి వేళలో మాత్రమే ఈ మూడు గ్రా మాల్లో చిరుత పులులు తిరు గతున్నా యని స్థానికు లు చెబుతు న్నారు. ఎన్ని సార్లు గ్రామ పెద్దలకు, అటవీ శాఖ అధికారులకు మొర పెట్టుకున్నా స్పందన లేదని, వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి చిరు తలు గ్రామంలోకి రాకుండా చిరుత తిరు గతున్న ప్రదే శాల్లో బోన్లు ఏర్పాటు చేసి వాటిని బంధించి అటవీ ప్రాంతంలో వదలాలని స్థానికులు కోరు తున్నారు.

Under Gurukul Rajkot Sansthan
SHREE SWAMINARAYAN GURUKUL INTERNATIONAL SCHOOL
• JADCHERLA •
Congratulations...
CBSE X BOARD 100%
Result - 2024-25
1st Rank
ISHANK BARTHWAL
HT 28150176
494/500
MBNR Dist
All India Rank - 5th
SAI CHETHAN 96.80%
ARYAN 93.20%
SREEMUKH 92.40%
ARYAN 92.40%
RAMAN 92%
TEJAS 91.80%
NAVEEN 91.60%
SATHVIK 90.20%
HRITHIK 90%
ADMISSIONS OPEN
Day School - UKG to X | Hostel - IV to X
9010200016 / 7
Campus@ Kistampally (Vill), Jadcherla (M), Mahabubnagar (Dist.), TG - 509301
jadcherla@gurukul.org gurukul.org/jadcherla